ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వరంగల్ రూరల్
20
శుక్రవారం 11, ఆగస్టు 2017

పారదర్శకతే లక్ష్యం..



ఈ -పాస్ యంత్రాన్ని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మోహన్‌నాయక్‌కు అందిస్తున్న కలెక్టర్, జేసీ

- ప్రజా పంపిణీలో సమూల మార్పులు..
- సెప్టెంబరు ఒకటి నుంచి ఈ-పాస్ ద్వారా సరుకులు
- డీలర్లు యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి
- శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్
- డీలర్లకు యంత్రాల పంపిణీ

వివరాలు: 20లో...



నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రి

వైద్యం దైన్యం

- నర్సంపేట ఏరియా ఆస్పత్రిని పట్టించుకోని ప్రభుత్వం
- పెరుగుతున్న రోగుల సంఖ్య.. సరిపోని 50పడకలు
- బుట్టదాఖలైన వంద, 250 పడకల ప్రతిపాదనలు
- అందని అత్యవసర వైద్యం...
- వెంటాడుతున్న వైద్యుల కొరత
- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఏర్పాటుకాని డయాలసిస్ సెంటర్
- ఆస్పత్రికి చేరని అంబులెన్స్... రోగులకు తప్పని ఇబ్బందులు

జిల్లాలోనే అతిపెద్ద ఆస్పత్రిగా ఉన్న నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించింది. 50 నుంచి వంద పడకల స్థాయికి పెంచాలని కొన్నేళ్ల క్రితం పంపిన ప్రతిపాదనలు, ఇటీవల 250 పడకలకు పెంచి జిల్లా స్థాయి ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పంపిన ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. దీంతో ఒకే మంచంపై ఇద్దరు ముగ్గురు రోగులు పడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అత్యవసర సేవలు అందుబాటులో లేకపోవడంతో రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, కిడ్నీ వ్యాధిగ్రస్థులు, పురుగుల మందు తాగిన వారిని వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎంకు రెఫర్ చేస్తున్నారు. ఫలితంగా ఎన్నో ప్రాణాలు మార్గమధ్యలోనే గాల్లో కలుస్తున్నాయి. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కాగితాలకే పరిమితమైంది. ఆస్పత్రి దీనస్థితిపై ప్రత్యేక కథనం.

-నర్సంపేట



కిటకిటలాడుతున్న ఓపీ

2



విద్యాభివృద్ధికి శాలసిద్ధి

- ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ పోర్టల్
- విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై నిరంతర సమీక్ష
- 7 పాయింట్ల ఎజెండా అమలే ధ్యేయం
- తాము సేవలందించే బడులకు గ్రేడింగ్ ఇచ్చే అవకాశం ఉపాధ్యాయులకే..

10

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎడ్ల అశోక్‌రెడ్డి



కేసీఆర్ మోసకారి..

- సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిదా..
- మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు కేంద్ర నిధులు
- కేంద్ర మంత్రులు లేనిది శంకుస్థాపన ఎలా చేస్తారు...
- తెలంగాణను మోసం చేస్తున్న కేసీఆర్
- పోచంపాడ్‌తో వరంగల్‌కు ఒరిగేదేమీ లేదు..
- బీజేపీ నేతల ధ్వజం

20

డీవార్మింగ్ మందుల పంపిణీ

గీసుగొండ : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ సెంటర్‌లలోని విద్యార్థులకు గురువారం నట్టల నివారణ టాబ్లెట్స్‌ను వేశారు. మండలంలో మొత్తం 9,253మందికి అల్బెండజోల్ మాత్రలను వేసినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌజన్య తెలిపారు.

'జిల్లా కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి'

గీసుగొండ : అన్ని మండలాలకు అనుకూలంగా ఉండే గీసుగొండ మండలంలోనే జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. కోటగండి నుంచి కొమ్మాల వరకు గల ప్రదేశంలో ఎక్కడైనా జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కొనాయిమాకులలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు వజ్రరాజు, ధర్మేందర్, శ్రావణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో కేయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. కేయూ ఎగ్జిక్యూటివ్ కమిటీలో ప్రధానంగా ఇటీవల అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదోన్నతులకు అనుమతి, నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ (న్యాక్) పర్యటన కోసం సన్నద్ధమయ్యేందుకు చేస్తున్న కార్యక్రమాల మీద చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాకతీయ యూనివర్సిటీకి రెగ్యూలర్ పాలక మండలి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారులతోనే ఈసీ సాగుతుంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కమిషనర్, రాష్ట్రఆర్థికకార్యదర్శి, రాష్ట్ర స్పెషల్ సెక్రటరీలు ఈసీలో సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్. సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం ఎగ్జిక్యూటివ్ కమిటీకి బాధ్యులుగా వ్యవరిస్తారు. ఇటీవల కేయూలో జరిగిన కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం(క్యాస్) ఇంటర్వ్యూల్లో జరిగిన అసిస్టెంట్ ప్రొఫెసర్ల పదోన్నతులు, న్యాక్ సన్నద్ధత కోసం చేస్తున్న కార్యాచరణ మీద ఈసీ దృష్టి సారించి చర్చించినట్లు సమాచారం.

వైద్యం.. దైన్యం

☞ **నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాల కరువు**

■ నర్సంపేట

జిల్లాలో అతిపెద్ద ఆస్పత్రిగా గుర్తింపు పొందిన నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఆస్పత్రిలో సౌకర్యాల కల్పన, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతోపాటు సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

1999లో ఆస్పత్రి ఏర్పాటు..

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి తొలుత 30పడకలతో ప్రారంభంకాగా.. తదానంతరం 50పడకలకు ప్రభుత్వం పెంచింది. తర్వాత ఈ ఆస్పత్రిని 100పడకల స్థాయికి పెంచాలని కొన్నేళ్ల క్రితం పంపిన ప్రతిపాదనలు ఆచరణకు నోచుకోలేదు. ఇటీవల 250 పడకలకు పెంచి జిల్లాస్థాయి ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పంపిన ప్రతిపాదనల కూడా అమలుకు నోచుకోలేదు. అయితే ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి భవనాన్ని గత టీడీపీ ప్రభుత్వ హయంలో 1999 జూన్‌లో నిర్మించారు. ఈ క్రమంలో 30పడకల నుంచి 50పడకలకు పెంచుతూ ఆస్పత్రిని నిర్మించినప్పటికీ.. రోజురోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్యతో ఆస్పత్రిలో పడకలు సరిపోవడం లేదు.

ఒకే మంచంపై ఇద్దరి రోగుకులకు చికిత్స..

ఈ వర్షాకాలంలో సీజన్‌లో ఒకే మంచంపై ఇద్దరి వంతున ఉంచి.. వైద్యసేవలు అందించాల్సిన దుస్థితులు ఏరియా ఆస్పత్రిలో నెలకొంటున్నాయి. కొన్నేళ్ల క్రితం 50పడకల ఈ ఆస్పత్రిని వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ పంపిన ప్రతిపాదనలు బుట్టదాఖలయ్యాయి. రెండు నెలల క్రితం ఇదే ఆస్పత్రిని 250పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచన మేరకు అధికారులు ప్రతిపాదనలను తయారు చేసి పంపిన ప్రతిపాదనలకు అతిగతీలేదు.

రెండు జిల్లాల రోగులకు పెద్దదిక్కు..

తొమ్మిది మండలాల ప్రజలకు ఏకైక దిక్కయిన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి నియోజకవర్గంలోని నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ చెన్నారావుపేట, ఖానాపురం మండలాలతోపాటు మహబూబాబాద్ జిల్లాకు చెందిన కొత్తగూడ, గూడూరు, గంగారం, మండలాల ప్రజలకు ప్రధానంగా మారింది. ఈ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వచ్చే అవుట్ పేషెంట్ల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. రోజూ 150నుంచి 250మంది అవుట్ పేషెంట్లు వైద్య పరీక్షలకు వచ్చి మందులు తీసుకొని వెళ్తుంటారు.



నర్సంపేటలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

అత్యవసర సేవలు అంతంతే.!

వైద్య సిబ్బంది కొరత కారణంగా.. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు, కిడ్నీ వ్యాధి, పురుగుల మందుసేవించి వచ్చిన వ్యక్తులకు ఏరియా ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో అత్యవసర సేవలు అందడం లేదు. ఆపదలో వచ్చే వారికి ప్రథమ చికిత్సలు చేసే వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రంలోని ఎంజీఎంకు రెఫర్ చేస్తున్నారు. కాగా, చికిత్సల కోసం వెళ్తూ మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. ఈ ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు అందించే డాక్టర్ల నియామకాలను చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మత్తు, గైనకాలజిస్ట్ డాక్టర్ల కొరత..

పెరుగుతున్న రోగుల సంఖ్యకనుగుణంగా ఆస్పత్రిలో డాక్టర్ల నియామకం జరగలేదు. గత ఏడాది కాలంగా ప్రసవాల సంఖ్య పెరిగింది. ప్రభుత్వం తాజాగా అమలు చేసిన కేసీఆర్ కిట్టు పథకం అమలుతో ప్రసవాల కోసం వచ్చే గర్భిణీలు అధికమయ్యారు. ఇద్దరు మత్తు డాక్టర్లు ఉండాల్సి ఉండగా.. ఒక్కరు మాత్రమే ఉన్నారు. ఈ డాక్టర్ సెలవులపై వెళ్లితే ఆపరేషన్లు నిలిచిపోవాల్సిందే! మరి ఇద్దరు గైనకాలజిస్టులు ఉండాల్సి ఉండగా, ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. ప్రతీ సోమ, శనివారాల్లో 50నుంచి వందమంది గర్భిణీలు వైద్య పరీక్షల కోసం వస్తుంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య పరీక్షల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డాక్టర్ల కొరత కారణంగా చాలామంది ప్రసవాల కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితులను ఎదుర్కొంటున్నారు.

ఔట్ పేషెంట్లకు తిప్పలు..

ఔట్ పేషట్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం నుంచే రోగులు పెద్ద సంఖ్యలో వరస కడుతున్నారు. సరిపడా వైద్య సదుపాయాలు ఆస్పత్రిలో లేకపోవడంతో గంటల తరబడి లైన్లో నిల్చోవాల్సి వస్తోందని రోగులు వాపోతున్నారు. ఆస్పత్రిలో సరిపడా వసతులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాగితాలకే పరిమితమైన డయాలసిస్ సెంటర్..

నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరైనట్లు ప్రభుత్వం ప్రకటించి నెలలు గడుస్తున్నా సెంటర్ ఏర్పాటు కాలేదు. దీంతో మూత్రపిండాల వ్యాధిగ్రస్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మూత్రసిండల వ్యాధితో బాభపడుతున్న వారు ఒకసారి డయాలసిస్ చేసుకోవడానికి రూ.15నుంచి 20వేల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. స్థానికంగా డయాలసిస్ సెంటర్‌లేక వరంగల్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని మూత్ర పిండాల వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్నారు. నర్సంపేట ఆస్పత్రికి డయాలసిస్ సెంటర్ మంజూరైనట్లు సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి వెల్లడించి నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించాలని నర్సంపేట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఆస్పత్రికి అంబులెన్స్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

పదోన్నతిపై వెళ్లిన గైనకాలజిస్ట్..

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌గా పనిచేసిన డాక్టర్ జగదీశ్వర్ ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పదోన్నతిపై వెళ్లారు. దీంతో ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ కొరత అనివార్యమైంది. ప్రస్తుతం ఈ ఆస్పత్రిలో డాక్టర్ సునిత, గర్భిణీలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఇద్దరు గైనకాలజిస్ట్ డాక్టర్లను నియమించాలని, సమస్యలను పరిష్కరించి, 250పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఏరియా ఆస్పత్రిలో ఔట్ పేషంట్ల పడిగాపులు

ఉద్యమంలా మొక్కలు నాటాలి

కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్
వరంగల్ సీపీ సీధీర్‌బాబు



మొక్కను నాటి, మట్టిని నింపుతున్న సుధీర్‌బాబు, పశాంత్ జీవన్ పాటిల్

దామెర : ప్రతీ ఒక్కరు ఉద్యమంలా మొక్కలను నాటాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, వరంగల్ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్‌బాబు పిలుపునిచ్చారు. ఊరుగొండ గ్రామశివారులోని వరంగల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ (విట్స్) ప్రాంగణంలో గురువారం పోలీసు శాఖ పరకాల డివిజన్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై వివిధ రకాలైన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లతోనే వాతావరణ సమతుల్యత పెరుగుతుందని, మనిషికి ప్రాణవాయువునిచ్చే చెట్లను రక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. చెట్లు అధికంగా ఉంటేనే వర్షాలు సకాలంలో కురుస్తాయని తెలిపారు.

వరంగల్ సర్కిల్ సీఎఫ్‌వో అక్బర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డీసీపీ ఎమ్డీ ఇస్మాయిల్ మాట్లాడుతూ 30లక్షల మొక్కలు నాటడం పూర్తయిందని వివరించారు. ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర, ఎంపీడీవో నర్మద, డీఎఫ్‌వో పురుషోత్తం, గిర్దావర్ షఫీ అహ్మద్, సీఐ పి.శ్రీనివాస్, జానీ నర్సింహులు, ఎస్సైలు వెంకటప్పయ్య, రవీందర్, విఠల్, విట్స్ కళాశాల యాజమాన్యం మహేష్, కరస్పాండెంట్ మహేందర్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన గ్రీన్‌వుడ్ విద్యార్థులు

గీసుగొండ : మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని గురువారం హన్మకొండ ఎర్రగుట్టలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి గురించి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కూసం రాజమౌళి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సదాశివయ్య, ఉపాధ్యాయులు చిట్టిబాబు, సురేందర్, భాస్కర్, ప్రమీల, భద్రయ్య, రమాదేవి, సింగిరెడ్డి జ్యోతి పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రీన్‌వుడ్ విద్యార్థులు

పేరుకే.. ప్రజావాణి..!



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ (ఫైల్)

వరంగల్ రూరల్

ప్రజలు ప్రభుత్వ విభాగాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో తమ సమస్యలకు పరిష్కారం లభించకపోతే జిల్లా సర్వాధికారికి ఫిర్యాదు చేసేందుకు వీలుగా ప్రజావాణి ఏర్పాటుచేశారు. ప్రజలు కలెక్టర్‌కు నేరుగా తమ సమస్యలను రాత పూర్వకంగా విన్నవించుకునే వెసులుబాటు ప్రజావాణి కార్యక్రమం ద్వారా కల్పించింది. అయినా సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం లేదు. జిల్లా ఏర్పడిన 9నెలల్లో ప్రజావాణి నిర్వహణపై కథనం..

సమస్య ఎక్కడ ఉందో మళ్లీ అక్కడికే..

ప్రజలు సమస్యల పరిష్కారానికి ప్రజావాణికి వెళ్తున్నారు. తమ సమస్యను మండల స్థాయిలో అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేస్తే మళ్లీ అదే అధికారికి సంబంధిత సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలివ్వడంతో సమస్య జఠిలమవుతోంది. తమపైన కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తారా..? అంటూ మరింత నాన్చుతున్నారని తెలిసింది. పరిష్కారం లభించకపోవడంతో పదేపదే విన్నవించుకుంటున్నారు. రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, నగర పాలక సంస్థ, హౌజింగ్, సంక్షేమ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయి. వివిధ మండలాల నుంచి 2456 ఫిర్యాదులు నమోదు కాగా అందులో 1863 ఫిర్యాదులను పరిష్కరించారు. ఇంకా 576 ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా వాటిని కొట్టివేశారు.

ప్రజావాణిలో నమోదవుతున్న ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సమస్యలను పూర్తి స్థాయిలో పరిశీలించి వాటిలో పరిష్కారమయ్యేవి ఎన్ని..? కానివి ఎన్ని..? అని పరిశీలించే విభాగం లేకపోవడంలో సాధారణంగా సంబంధిత జిల్లా అధికారి బదిలి చేస్తున్నారు. అసలు ఫిర్యాదులపై నిబంధనల ప్రకారం ఏం చేయాలనే విచారణ జరగకపోవడంతో పరిష్కారం నామమాత్రంగా జరుగుతుంది. నెలకు ఒకసారైనా వినతులపై ఉన్నధికారులు లోతైన పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

ఆగస్టు 15 లోపు పూర్తిచేయాలి

డీఈవో నారాయణరెడ్డి

గీసుగొండ: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారాన్ని ఆగస్టు 15 లోపు పూర్తిచేయాలని డీఈవో నారాయణరెడ్డి అన్నారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్‌పీ)ల సమావేశం డైట్ కళాశాల్లో గురువారం జరిగింది. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చైల్డ్ ఇన్ఫోపై నిర్లక్ష్యం చేసే ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఆర్‌పీలు వారి క్లస్టర్ పరిధిలోని పాఠశాలల ప్రొఫైల్‌ను తయారు చేసుకొని అధికారులు ఎప్పుడడిగితే అపుడు ఇచ్చే విధంగా ఉండాలన్నారు. ప్రతీరోజు ఒక పాఠశాలలో ప్రార్థన సమయంలో ఖచ్చితంగా ఉండి స్థానిక పరిస్థితిని ఫొటోల ద్వారా వాట్సప్ గ్రూప్‌లో చేర్చాలన్నారు. అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో వివరాలను నమోదు చేయాలన్నారు. పాఠశాలల సందర్శనలో మధ్యాహ్న బోజనంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. దీనిపై ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తోందని వివరించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించే విధంగా చూడాలన్నారు. సరిగా వంటలు చేయకుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యార్థుల త్రీ ఆర్స్ ప్రోగ్రెస్‌ను అప్‌డేట్ చేయాలన్నారు. సెప్టెంబర్ నుంచి విజిటింగ్ రిపోర్టులను ఆన్‌లైన్‌లో చేయాలన్నారు. క్లస్టర్ పరిధిలో పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దే సీఆర్పీలకు ఉత్తమ అవార్డులను కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సెక్టోరియల్ అఫీసర్ సంధ్యారాణి, ఎస్ఎస్ఏ డీపీవో రాజిరెడ్డి, సీఆర్పీలు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి సాగుదారులు?

నర్సంపేట టౌన్: నర్సంపేట మండలంలోని ఓ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని సాగు చేస్తు న్న కొంత మందిని నర్సంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిసింది. నర్సంపేట మండలంలోని దాసరిపల్లె గ్రామంలో ఓ వ్యక్తి తన పంటచేనులో అక్రమంగా గంజాయి మొక్కలను సాగుచేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు రెండు రోజుల క్రితం దాడి చేసి మొక్కలను ధ్వంసం చేశారని సమాచారం. అతనితో పాటు మరికొందరు చత్తీ‌ స‌గడ్ నుంచి ఎండుగంజాయిని తీసుకొచ్చి వరంగల్, హైదరాబాద్ నగరాలకు రవాణా చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న పోలీసులు గంజాయిసాగుదారుడితో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారని తెలిసిం ది. నర్సంపేట ప్రాంతంలో మళ్లీ గంజాయి వ్యాపారం గుట్టుచప్పుడు కాకుండా సాగుతుండడంతో పోలీసులు సవాల్‌గా తీసుకొని గంజాయిసాగుపై ప్రత్యేక దృష్టి సారించారు.

పలువురిపై కేసు నమోదు

నల్లబెల్లి: మండలంలోని రుద్రగూడెం చిన్నతండ, మామిండ్లవీరయ్యపల్లెలో గుడుంబా అమ్ముతున్న గుగులోతు రాజు, సాంబయ్యపై గురువారం కేసులు నమోదు చేశామని ఎస్సై రాజమౌళి తెలిపారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ..

మండలంలోని మేడపల్లి శివారు గొల్లపల్లెలో బుధవారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఐదుగురు వ్యక్తులపై పరస్పర కేసులు నమోదుచేశామని ఎస్సై రాజమౌళి తెలిపారు. వివరాలు ఇలాఉన్నాయి. గ్రామంలో భూమి అమ్మకాల వద్ద ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. బాధితుడు సోనబోయిన అయిలయ్య ఫిర్యాదు మేరకు రుద్రగూడెం గ్రామానికి చెందిన లెంకాల చేరాలు, గొల్లపల్లెకు చెందిన లెంకాల సాయిలుపై కేసునమోదయ్యింది. అలాగే చేరాలు ఫిర్యాదు మేరకు గొల్లపల్లెకు చెందిన సోనబోయిన అయిలయ్య, చిన్నాల మల్లయ్య, చిన్నాల రవిపై మరో కేసునమోదు చేశామన్నారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

వర్ధన్నపేట: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రైతు రాజీడి కృష్ణారెడ్డి అనే రైతు తనకున్న పశువులను మేత నిమిత్తం వ్యవసాయ భూముల వద్దకు తీసుకవెళ్లాడు. ఈ క్రమంలో స్తంభానికి విద్యుత్‌శాఖ అధికారులు అమర్చిన ఎర్త్‌వైరుకు వర్షాలకు విద్యుత్ సరఫరా కావడంతో ఎర్త్‌వైర్‌ను తాకిన పాడిగేదె అక్కడిక్కడే మృతిచెందింది. దీంతో బాధిత రైతుకు రూ.20వేల నష్టం జరిగిందని అధికారులు స్పందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మినీ లోకం



ఆర్ఎంపీ వైద్యం... డిగ్రీ విద్యార్థిని మృతి

మృతదేహంతో కుటుంబసభ్యుల ఆందోళన



అరుణ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



అరుణ (ఫైల్)

ఖానాపురం : ఆర్ఎంపీ వైద్యం వికటించి డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని ధర్మరావుపేట శివారు బాలు తండాలో గురువారం జరిగింది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బాలు తండాకు చెందిన దారావత్ రాంసింగ్ పెద్ద కుమార్తె డిగ్రీ చదువుతున్న అరుణ(17) ఈ నెల 7న స్వల్ప జ్వరంతో బాధపడుతుండగా ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపీ మద్రికుక్కల కుమారస్వామితో వైద్యం చేయించారు. గ్లూకోజ్‌లు, ఇంజక్షన్‌లు ఇచ్చిన కొద్దిసేపటికే అరుణ అస్వస్థతకు గురై స్పృహ తప్పిందని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వరంగల్‌కు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో ఎంజీఎంకు తరలించారు. ఎంజీఎంలో అరుణ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. దీంతో అరుణ మృతదేహాన్ని ధర్మరావుపేటలోని ఆర్ఎంపీ ఇంటి ఎదుట ఉంచి బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి ఎస్సై చేరుకొని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని తొలగించి, మృతిపై అనుమానం ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌లు

సంగెం: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న 13 ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని సంగెం ఎస్సై దీపక్ తెలిపారు. గురువారం తెల్లవారుఝామున మండలంలోని పలు గ్రామాల నుంచి వరంగల్ నగరానికి తరలిస్తున్న 13 ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసులు నమోదు చేశామన్నారు.

'ప్రొఫెసర్ సాయిబాబాను విడుదల చేసేవరకు ఉద్యమించాలి'

నర్సంపేట : ఆదివాసీలకు అండగా ఉంటూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాను విడుదల చేసే వరకు ఉద్యమించాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ టీపీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమాస కృష్ణ పిలుపునిచ్చారు. నర్సంపేటలోని వాసవి కల్యాణ మండపంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గురువారం సదస్సును టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సామ్రాజ్య ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తూ బహుళ జాతి కంపెనీల వల్ల అన్యాయానికి గురవుతున్న ఆదివాసీ ప్రజలకు అండగా పని చేస్తున్న సాయిబాబాను కుట్ర పూరితంగా అరెస్టు చేసి జీవితఖైదిగా అండమాన్ సెల్‌లో వేయడాన్ని టీపీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే సాయిబాబాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సుజాత, సాయిబాబా సోదరుడు రాందేవ్, నారాయణరావు, టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, రమాదేవి, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు సుమన్, టీపీఎఫ్ ప్రధాన కార్యదర్శి భారతి, పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు, దుర్గప్రసాద్,పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించటంలో జాప్యం

చెన్నారావుపేట : విద్యార్థులకు అందించాల్సిన ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలను అధికారులు అందించడంలో జాప్యం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పరికి మధుకర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసినప్పటికీ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. అధికారులు ఇప్పటికైనా సకాలంలో ధ్రువీకరణ పత్రాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎనుగుతల నరేష్, శ్రీపాల్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు



నర్సంపేటలో బస్సును ప్రారంభిస్తున్న నగరపంచాయతీ చైర్మన్

నర్సంపేట : పోచంపాడ్ బహిరంగ సభకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరుమండలాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఆర్టీసీ బస్సుల్లో గురువారం ఉదయం తరలివెళ్లారు. పట్టణంలోని 20 వార్డుల నుంచి 10 ఆర్టీసీ బస్సుల్లో 500 మంది మహిళలు, యువకులు తరలి వెళ్ళారు. నర్సంపేట నుంచి వెళ్లే బస్సును నగరపంచాయతీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వెంకటరెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డి టీఆర్ఎస్ జెండాను ఊపి ప్రారంభించారు. వెళ్లిన వారిలో కౌన్సిలర్లు, ఆరు మండలాల్లోని గ్రామాల పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ విజయవంతం

నర్సంపేట టౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ ఇచ్చిన కళాశాలల బంద్ పిలుపులో భాగంగా నర్సంపేటలో కళాశాలల బంద్ గురువారం విజయవంతమైంది. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భూక్య సంధ్య ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు పట్టణంలో కళాశాలల బంద్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో పురుషోత్తం, అఖిల్, దేవేందర్, మునేందర్, పవన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సన్నబియ్యమేవి.?

దొడ్డు అన్నం తినలేక అవస్థలు..

ఆసక్తి చూపని బాలింతలు, గర్భిణులు

ఖానాపురం : గర్భిణులు, బాలింతలకు పోషకాహారాలు అందించాలని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మీ పథకం అమలు చేస్తోంది. రోజూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ సేవలతోపాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడతారు. ఇంత వరకు బాగానే ఉన్నా అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయకపోవడంతో దొడ్డు బియ్యంతోనే వంట చేస్తున్నారు. దొడ్డు బియ్యం అన్నం తినలేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి హాజరు కావడం లేదు. సీఎం కేసీఆర్ ఏప్రిల్ నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. కానీ నేటి వరకు అతీగతీ లేదు. దీంతో నిర్వాహకులు దొడ్డు బియ్యంతోనే వంటలు చేస్తున్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో కానరాని బాలింతలు, గర్భిణులు

నర్సంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 343 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 3నుంచి 6సంవత్సరాల చిన్నారులు 16వేలమంది, గర్భిణులు 1972మంది, బాలింతలు 1755 మంది ఉన్నారు. వీరికి బలవర్ధక పోషకాహారం అందించేందుకు ఆరోగ్యలక్ష్మీ పథకంలో భాగంగా రోజూ మెనూ ప్రకారం ఒక పూట గుడ్డుతో మధ్యాహ్న భోజనం పెడతారు. దొడ్డు బియ్యం అన్నం కావడంతో వారు తినలేక పోతున్నారు. రోజు రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో వారి హాజరు శాతం తగ్గిపోతోంది. దీంతో బాలింతలు, గర్భిణులకు పూర్తిస్థాయిలో పోషక విలువలు అందడం లేదు. ప్రభుత్వ పాఠశాలలకు, హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేస్తున్న అంగన్‌వాడీలకు సరఫరా చేయకపోవడం దారుణమని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీలకు సన్న బియ్యం సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

తినలేక పోతున్నాం : ఆంగోతు సునిత, బాలింత, ఖానాపురం



దొడ్డుబియ్యం అన్నం తినలేక పోతున్నాం. కడుపులో నొప్పి వస్తుంది. ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తానంది. రోజూ దొడ్డు బియ్యంతోనే అన్నం పెడుతున్నారు. అందుకే అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లడం లేదు.

మింగుడు పడటం లేదు : మల్యాల రాధిక, బాలింత, ఖానాపురం



అంగన్‌బడిలో దొడ్డు అన్నం పెడుతున్నారు. అన్నం మింగుడు పడటం లేదు. చాలా ఇబ్బందిగా ఉంది. తప్పదని తింటున్నాం. పౌష్టికాహారం అందిస్తామంటున్న ప్రభుత్వం దొడ్డు బియ్యంతో అన్నం పెట్టడం సరికాదు. సన్న బియ్యంతో అన్నం పెట్టాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం : సీడీపీవో పద్మ

అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డు బియ్యం అన్నం తినలేక గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం, దొడ్డు బియ్యం కావడంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతల హాజరు శాతం తగ్గుతోంది. సన్నబియ్యం సరఫరా చేస్తే హాజరుశాతం పెరిగే అవకాశం ఉంది. సన్న బియ్యం సరఫరాకు ప్రభుత్వం నుంచి జీవో రాలేదు.

ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

దుగ్గొండి : జాతీయ నులిపురురుగు దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లోని విద్యార్థులకు గురువారం నులిపురుగుల నివారణకు గుళికలు వేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 ప్రభుత్వ పాఠశాలలు, 6 ప్రైవేట్ పాఠశాలలోని 3368 మంది విద్యార్థులకు, కేశవపురం ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 పాఠశాల్లోని 1029 మంది విద్యార్థులకు గుళికలు వేయడం జరిగిందని డాక్టర్లు కొంరయ్య, భావన తెలిపారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.



బుధరావుపేట హైస్కూల్‌లో విద్యార్థులకు మందులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సుభాన్‌బీ

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నులి పరుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని 11 సబ్ సెంటర్లల్లో 9వేల 360 మంది విద్యార్థులకు మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ వీరేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, ఫార్మసిస్ట్ రమాదేవి, స్టాఫ్‌నర్సు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో...

ఖానాపురం : మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా రుబెల్లా వాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాన్‌బీ, ఎంఈవో పూర్ణచందర్‌రావు, హెచ్ఎంలు, వైద్య సిబ్బంది శ్యాం, భాస్కర్, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే, మాజీ ఎంపీ

నల్లబెల్లి : మండలంలోని గుండ్లపాడ్ శివారు బజ్జతండాలో గురువారం లంబాడ గిరిజనుల తీజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు పెంచిన వరిమొక్కల బుట్టలకు వారు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం ఆ బుట్టలను యువతుల తలలపై పెట్టి నిమజ్జనానికి సాగనంపారు. అలాగే తండాలోని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు తండావాసులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు హింగే మురళీధర్, మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు వైనాల అశోక్, జాటోతు జీవ్లా, ఉపేందర్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



తీజ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి, మాజీ ఎంపీ బలరాంనాయక్

ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరం

నర్సంపేట టౌన్ : మండలంలోని ముత్తోజిపేట ప్రభుత్వ పాఠశాలలో హృదయ స్పందన హోప్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణులు డాక్టర్ పంచగిరి గిరిప్రసాద్ విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి దంతాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పిల్లలకు ఉచితంగా పేస్ట్‌లు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, అంగన్‌వాడీ టీచర్ దేవేంద్ర, సొసైటీ సభ్యులు శివతేజ, సాయికృష్ణ పాల్గొన్నారు.

'పార్టీ పటిష్ఠతకు కార్యకర్తలు పాటుపడాలి'

నర్సంపేట : జిల్లా పరిధిలోని అన్ని మండలాల్లో బీజేపీ పటిష్ఠతకు ప్రతీ కార్యకర్త పాటుపడాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహరాములు పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం పట్టణ పార్టీ అధ్యక్షుడు కందకట్ల టాకారాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని 24 పోలింగ్ బూత్‌ల పరిధిలో పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కల్వచర్ల రామాంజనేయులు, ఠాకూర్ రవీందర్‌సింగ్, సరిత, కస్నూరి సాంబయ్య, బోడ నవీన్‌నాయక్, నాగరాజు, శ్రీనివాస్, రాజేశ్వర్, విజేందర్, వెంకటేశ్వర్లు, హరికిరణ్, మహేష్, పాల్గొన్నారు.

మండల సమాఖ్య అధ్యక్షురాలిగా వంగ రమ్య



దుగ్గొండి : ప్రశాంతి మండల సమాఖ్య సంఘం అధ్యక్షురాలిగా మహ్మదాపురంకు చెందిన వంగ రమ్య ఎంపికయ్యారు. మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికల్లో పాలక వర్గాన్ని ఎంపిక చేశారు. ఉపాధ్యక్షురాలిగా నల్ల శాంత(తొగర్రాయి), ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రమ(మందపల్లి), సహాయకార్యదర్శిగా ఓ.కవిత(నాచినపల్లి), కోశాధికారిగా అన్నారపు లలిత(గుడ్డెలుగులపల్లి) ఎంపికయ్యారని ఏపీఎం రాజ్‌కుమార్ తెలిపారు. ఎన్నికల అధికారులుగా జిల్లా సీఆర్‌పీలు ఈ.రజిత, ఎం. మంజుల, ఆడిట్ అధికారి వెంకట్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, గ్రామాల వీవో సంఘాల అధ్యక్షకార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వం'

నర్సంపేట : ప్రజా సంక్షేమం కోసం పాటుపడాల్సిన బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.వెంకట్ అన్నారు. నర్సంపేటలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ 16 నుంచి 31 వరకు నిర్వహించే దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన బీజేపీ ప్రభుత్వ హామీ నేటికి అమలుకు నోచుకోలేదన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గోసంరక్షణ పేరుతో క్రిస్టియన్లపై దాడులకు పురిగొల్పుతూ మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీపీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.చుక్కయ్య, పెద్దారపు రమేష్, చిరంజీవి, స్వామి, వెంకన్న, బాబు, రాగసుధ, వీరాచారి, పాల్గొన్నారు.

'కౌలు రైతులు రుణ అర్హత కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి'

పర్వతగిరి : మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హులైన కౌలు రైతులు రుణ అర్హత కార్డుల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నేటి నుంచి 20వ తేదీ వరకు కౌలు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. కౌలురైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఉధృతమవుతున్న ఉపాధ్యాయుల ఉద్యమం

తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా
సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్



నర్సంపేట ధర్నాలో మాట్లాడుతున్న బాలకుమార్


రాయపర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నర్సంపేట : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే ప్రభుత్వం అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేటలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం ఎదుట చేపట్టిన పలు ఉపాధ్యాయ సంఘాల ధర్నాలో డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.బాలకుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకే వర్తింపజేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింప జేయాలా? వద్దా అనేది ఆయా రాష్ట్రాలకే కల్పించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2004లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా పాతపెన్షన్ విధానాన్ని రద్దు చేసి 653, 654, 655 జీవోల ద్వారా సీపీఎస్ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ పాతపెన్షన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతూ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించి ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలన్నారు. పాతపెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేసే వరకు జరిగే ఉద్యమాల్లో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నవీన్, శ్రీనివాసరావు, శ్యాంప్రసాద్, సంపత్, సర్దార్, కొమ్మాలు, రవీందర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయకుండా ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నదని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుంటి రాంచందర్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ రాజేంద్రనాథ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈధర్నాలో గోవర్ధన్, మహేందర్, రాజు, రాజశేఖర్, బాలు, ఉమ, సునిత, పాల్గొన్నారు.

ఖానాపురంలో...

ఖానాపురం : సీపీఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీసీపీఎస్ఈఏ రాష్ట్ర కార్యదర్శి రవిచంద్ర, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, కుమారస్వామి, రాంమోహన్‌రావు, బుచ్చిరాములు, మల్లయ్య, సుధాకర్, మోహన్, రాందాస్, సురేందర్, రాజు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో...

రాయపర్తి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుఎస్‌పీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల రాజలింగం ఆధ్వర్యంలో తహసీల్దార్ వాసం రాంమూర్తికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కన్వెనర్ శ్రీనివాస్, విజయ్, వెంకటరమణ, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

'దీపం కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి'

రాయపర్తి : దీపం పథకంలో కనెక్షన్ పొందడానికి ఆహార భద్రత కార్డు ఉన్న వారంతా అర్హులేనని, వారు వీఆర్వోకు దరఖాస్తు చేసుకోవాలని నాయబ్ తహసీల్దార్ గౌరిశంకర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో గ్యాస్ కనెక్షన్లు పొందని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా తీజ్ వేడుకలు

పర్వతగిరి : మండలంలోని ఆయా గ్రామాల శివారుతండాల్లో గురువారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలకు చెందిన యువతులు గోధుమనారు బుట్టలతో తండాల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చే శారు. ఊరేగింపు సందర్భంగా గిరిజన యువతుల పాటలు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. దౌలత్‌నగర్ శివారు ఇస్లావత్‌తండా, బూర్గుమళ్ల శివారు మంక్యాతండాలో బంజారా యువకులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ దేవేందర్, దేవుజా, నర్సింహ, రమేష్, రాజు, సురేష్, సోమ్లా, సుమన్, లాలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో 'హరితహారం'


గోపాలపురంలో మొక్కలు నాటుతున్న ఏసీపీ మురళీధర్

నర్సంపేట : మండలంలోని నాగుర్లపల్లెలో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా నర్సంపేట ఎస్సై హరికృష్ణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరెడ్డి, గ్రామస్తులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నర్సంపేటలో...

నర్సంపేట టౌన్ : నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, పోలీసుల ఆధ్వర్యంలో 500టేక్ మొక్కలను ఎస్సై హరికృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకొని వాటికి నీరుపోస్తూ రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలంలోని గోపాలపురం శివారులోని మల్లికార్జున్ గుప్త పంట క్షేత్రంలో పోలీసుల ఆధ్వర్యంలో హరితహారంలో భాగంగా ఏసీపీ మురళీధర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామగ్రామాన ఉద్యమంగా మొక్కలు పెంచాలన్నారు. మండలంలోని మహ్మదాపురం, తిమ్మంపేట గ్రామాల్లో 4000 మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సీఐ బోనాల కిషన్, ఎస్సై బాస్కర్‌రెడ్డి, పీసీలు దేవేందర్, శ్రీనివాస్, విజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని మగ్గంపురం అక్కల్‌చెడలో ఎస్సై జగదీష్ 2500 మొక్కలను పంపిణీ చేశారు. సర్పంచ్ అరుణ, సిబ్బంది నరేష్, సాయికిరణ్, పాల్గొన్నారు.

ఖానాపురంలో...

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట, కొత్తూరు, చిలుకమ్మతండాల్లో పోలీసులు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గురుస్వామి, సర్పంచ్ సుభాన్‌బీ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : మండల కేంద్రంలో రైతు అనిమిరెడ్డి రాంచంద్రారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏసీపీ దుర్గయ్యయాదవ్ యూకలిప్టస్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆదినారాయణ, ఎస్సైలు సందీప్, శ్రీధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేటలో రైతుకు మొక్కలు అందజేస్తున్న ఏసీపీ దుర్గయ్యయాదవ్

'ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలి'


ఈజీఎస్ సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న ప్రసన్న

రాయపర్తి : జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను అక్రమాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని నర్సంపేట ఏపీడీ ప్రసన్న అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ ఆవరణలో పదవ సామాజిక ప్రజావేదిక ఎంపీపీ గుగులోతు విజయనామానాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రూ. 5.60 కోట్ల నిధులతో మండలంలో చేపట్టిన పనుల అవకతవకలపై సామాజిక తనిఖీ నిర్వహించి నివేదికలను బీఆర్పీలు చదివి వినిపించారు. మండలంలోని గన్నారంలో పాంపాడ్స్ తవ్వకాలు చేపట్టి తిరిగి పూడ్చారని సామాజిక తనిఖీలో తేలడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో పనులు జరిగిన చోట కూలీల సంతకాలు తీసుకోవడం లేదని, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నిర్లక్ష్య ధోరణి కనబరిచినట్లు వెల్లడించారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోజెస్, అధికారులు సత్యనారాయణ, దేవేందర్‌రెడ్డి, ఏపీవో పాతిమామేరీ, నర్సయ్య, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

'నులి పురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం'

రాయపర్తి : నులి పురుగుల నివారణతోనే పిల్లల ఎదుగుల పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అనురాధ తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు విద్యారెడ్డి, సీహెచ్‌వో నెహ్రూచందనాయక్, ఏఎన్ఎంవో దేవ్‌సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోచంపాడు సభకు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

వర్ధన్నపేట : మండలంలోని టీఆర్ఎస్ శ్రేణులతో పాటు పర్వతగిరి, రాయపర్తి మండలాల్లోని పార్టీ శ్రేణులు పోచంపాడు బహిరంగ సభకు తరలివెళ్లారు. సభకు తరలిన వారిలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మూడు మండలాల్లోని గ్రామాల్లోని పార్టీ శ్రేణులు ఉన్నారు.



చలో పోచంపాడ్‌కు తరలిన టీఆర్‌ఎస్ నేతలు..

ఆత్మకూరు: పోచంపాడ్ శంకుస్థాపనకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు గురువారం టీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు, మహిళా సంఘాలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. టీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాంతాల కేశవరెడ్డి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలనుసారం మండల కేంద్రం నుంచి వాహనాల్లో స్వచ్ఛందంగా తరలి వెళ్తున్నామన్నారు. పరకాల నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆకర్షితులై టీఆర్‌ఎస్ సభకు తరలి వస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపు మల్లికార్జున్ , ,టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు జనగాం సాంబయ్య గౌడ్, జనగాం రాజు గౌడ్, ఎండి అంకూస్, కొమ్ము కుమారస్వామి, భాషబోయిన సదానందం, మునుకుంట్ల సతీష్ తదితరులు ఉన్నారు.

సంగెంలో..

సంగెం: శ్రీరాంసాగర్ ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న పునరుజ్జీవ పథకానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, టీఆర్ఎస్‌నేతలు, పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తరలివెళ్లారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి చాలామంది వెళ్లారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ కందకట్ల నరహరి, తీగరాజుపల్లిలో సర్పంచ్ రంగరాజు నర్సింహాస్వామిలతో పాటు పలుగ్రామాల్లో పార్టీకి చెందిన నేతలు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని వివిధ గ్రామాల నుంచి పోచంపాడు సభకు టీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు 6 బస్సులో తరలివెళ్లారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్, వల్పదాసి చంద్రమౌళి, నాయకులు దుంపల మహేందర్, వడ్డెపెల్లి శ్రీనివాస్, గుర్రం అశోక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండలో..

గీసుగొండ: నిజామాబాద్ జిల్లా పోచంపాడులో నిర్వహించిన టీఆర్‌ఎస్ బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సభకు వెళ్లె బస్సులను టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలీస్ ధర్మారావు ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

వర్ధన్నపేట : రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు జల్లులతో మండలంలోని డీసీతండా శివారులోని నీలగిరిస్వామితండాలో ఇల్లు నేలమట్టమైంది.వివరాల్లోకి వెళితే తండాకు చెందిన నెతావత్ లాల్య ఇంటి గోడలు వర్షంతో తడిసిపోయాయి. కుటుంబమంతా బుధవారం రాత్రి ఇంట్లోని ద్రిస్తున్న సమయంలో ఒక్కసారి ఇంటి గోడ కూలిపోయింది.ఆందోళన చెందిన అతడి భార్య పిల్లలు ఇంటి బయటకు పరుగెత్తారు దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గిరిజన నాయకులు,స్థానికులు కోరుతున్నారు.

మార్కెట్ ధరలు (09-08-2017)
కూరగాయల ధరలు (10 కిలోలకు)

పేరు	కనిష్ఠ	గరిష్ఠ
టమాట	400	420
పచ్చిమిర్చి	380	400
దేశిచిక్కుడు	350	370
గోరుచిక్కుడు	200	220
క్యాబేజీ	180	200
కంద	300	320
బెండకాయ	180	200
కాకరకాయ	180	200
ఫ్లవర్	500	520
వంకాయ/చెమ్కి	300	320
బిన్నిస్	500	520
క్యారట్ (హైదరాబాద్)	600	620
కీర దోసకాయ	280	300
బీట్‌రూట్	400	420
ఆలుగడ్డ	180	200
చామగడ్డ	300	320
బీర్యాక్యాయ	280	300
దోసకాయ	160	180
దొండకాయ	180	200
ధాన్యం (100 కిలోలు)		
మక్కలు కొత్తవి (వ్యాపారస్తులు)	1565	1580
జనుములు	3089	3089
వేరుశనగ1-4-2014 నుంచి)	2000	4750
కందులు కొత్తవి	3560	3913
పెసర్లు	3625	3625
నువ్వులు (తెల్లవి)	4455	5321
పత్తి (వ్యాపారస్తులు)	4850	5170
పసుపు (కాడి)	6500	7500
గోల	6200	7100
తేజ	2000	4800
వండర్‌హాట్	1100	2000
మిర్చి (తాలు)	100	1000
పప్పులు క్వింటాల్‌కు		
కంది పప్పు	4900	6000
పెసరపప్పు	5800	6800
మైసూర్ పప్పు	4900	5500
శనిగపప్పు	6000	7300
చక్కెర	1920	2100
ఉల్లగడ్డలు	800	900
బియ్యం		
దొడ్డురకం	1900	2500
విజయమసూరి	4000	4300
స్టీల్, సిమెంట్ ధరలు		
సిమెంట్ (బస్తాకు)	320	330
స్టీల్ (వైజాగ్)	4400	4550
టిఎంటి	3550	3650
నూనెలు కిలో...రూ.		
పల్లినూనె	95.00	100.00
పామోలిన్	58.00	60.00
కాటన్‌సీడ్	59.00	60.00
రైస్‌బ్రాన్	75.00	77.00
నువ్వులనూనె	110.00	115.00
కొబ్బరినూనె	160.00	165.00
గోల్డ్‌డ్రాప్‌ప్యాకెట్	85.00	89.00
పామోలిన్ ప్యాకెట్	60.00	62.00
కర్నూల్ ప్యాకెట్	115.00	120.00
-బులియన్ మార్కెట్ (10 గ్రాములు)		
బంగారం	29.900	
వెండి	41.000	

ధరలు
నెక్ ధర 100 కోడిగుడ్లకు రూ. 315

-వరంగల్ టౌన్...

సినిమాలు

● **పరకాల**

జయ డీలక్స్ : ఫిదా
కాకతీయ : గౌతమ్‌నంద
నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**

రాంరాజ్: : నక్షత్రం
జయశ్రీ : ఫిదా
అరవింద : గౌతమ్‌నంద

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మాయమాటలతో నిలువునా ముంచాడు..

● నగరంలో నకిలీ బాబా మోసం ● రూ.14లక్షలు కోల్పోయిన ముస్లిం కుటుంబం ● కేసు నమోదు చేసిన సుబేదారి పోలీసులు



భార్యాపిల్లలతో బాధితుడు ఖాజామొయినొద్దీన్

వరంగల్ అర్బన్‌క్రైం: మాయమాటలతో తమను నమ్మించి డబ్బులు కాజేసిన పీర్‌బాబా నుంచి డబ్బులు ఇప్పించి అతడి మనుషుల నుంచి కాపాడాలని ఓ ముస్లిం కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. మంత్రాలతో డబ్బులు రెట్టింపు చేస్తానని తమవద్ద పెద్ద ఎత్తున డబ్బులు గుంజాడని, చివరకు మోసాన్ని గ్రహించి డబ్బులు తిరిగివ్వాలని కోరితే తన మనుషులతో చంపడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితులు సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఖాజామొయినొద్దీన్, అతని భార్య నాజ్‌నీర్ మన్సూర్‌తో పాటు సుబేదారి సీఐ అనుముల శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... హన్మకొండ జులైవాడకు చెందిన ఖాజామొయినొద్దీన్ వరంగల్ ఎన్‌ఐటీలో ఎంటెక్ పూర్తిచేసి 2009లో ఉద్యోగం నిమిత్తం దుబాయ్‌కి వెళ్లాడు. ఆ తర్వాత శంభునిపేటకు చెందిన ఆయన వదిన ద్వారా సయ్యద్ మస్తాన్‌అలీ అలియాస్ అర్మాని బాబా అలియాస్ పీర్‌బాబాతో పరిచయం ఏర్పడింది. మహారాష్ట్రకు చెందిన పీర్‌బాబా పదేళ్లుగా వరంగల్‌లో ఉంటున్నాడు. ఖాజా మొయినొద్దీన్ వద్ద డబ్బులు గుంజాలని ప్లాన్ వేసిన పీర్‌బాబా మోసానికి తెర తీశాడు. మాయ మాటలతో నమ్మించడం ప్రారంభించాడు.

ఎవరైనా చనిపోతే తన మంత్రశక్తితో వారిని నేరుగా దేవుడి వద్దకు పంపిస్తానని చెప్పాడు. దీనిని నమ్మిన ఖాజాకు సర్టిఫికెట్ కూడా ఇచ్చి డబ్బుల కోసం ముగ్గులోకి లాగాడు. ధర్మసాగర్ మండలంలోని ఓ గ్రామంలో దర్గా కడుతున్నానని.. ప్రహరీకి డబ్బులు సహాయం చేయాలని కోరాడు. ఇలా చేస్తే నీకు ప్రమోషన్‌తో పాటు మూడు రెట్లు డబ్బులు అధికం అవుతాయని నమ్మించాడు. దీంతో ఖాజా దుబాయ్ నుంచి రూ.50వేలు పంపించాడు. ఆ తర్వాత దుబాయ్‌లో కంటే తనవద్ద ఉంటే స్వర్గం చూపిస్తానని ఖాజాను 2013లో వరంగల్‌కు పిలిపించాడు. మీరు ఎంత డబ్బు ఇస్తే అంతకు రెట్టింపు చేసి ఇస్తానని నమ్మించాడు. అది నమ్మిన ఖాజా కుటుంబ సభ్యులు 2013 నుంచి ఇప్పటి వరకు రూ.14లక్షలు ముట్టజెప్పారు. ఒకమారు రూ.50వేలు, మరోమారు రూ.2 లక్షలు, మరోమారు రూ.8లక్షలు, చివరగా జెన్‌కోలో ఏఈ ఉద్యోగం ఇప్పిస్తానంటే రూ.3.50 లక్షలు ముట్టజెప్పినట్టు చెప్పారు.

ఇవే కాకుండా తన దర్గా పక్కన వ్యవసాయ భూమి ఉందని, రూ.11 లక్షలు ఇస్తే భూమి కొనిస్తానని నమ్మించాడు. దీంతో ఖాజా రూ.11లక్షలు కూడా ఇచ్చాడు. కానీ, భూయజమాని బూర అశోక్ గౌడ్ భూమిని బాబా పేరు మీద నోటరీ చేయించాడు. ఈ క్రమంలో భూమిని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని ఖాజా కోరగా బాబా స్పందించలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. చివరికి నేరుగా భూ యజమానితో కలిసి ఖాజా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత తనకు రావాల్సిన రూ.14లక్షలు ఇవ్వాలని ఖాజా కోరడంతో గత మార్చి 29న బాబా తన అనుచరులతో జులైవాడలో ఉంటున్న ఇంటి మీద దాడి చేయించాడు.

ఇదిలావుండగా రెండు మాసాలకు ఒక ఇల్లు మార్చే నకిలీ బాబా ముందుగా రాయపుర, చార్‌బౌళి, ఎల్‌బీ నగర్, మచిలీబజార్‌లో ఉండేవాడని బాధితులు చెప్పారు. తాము అడ్రస్ తెలుసుకుని వెళ్లి డబ్బులు అడగగానే అక్కడి నుంచి మరో చోటికి రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీ చేసి వెళ్లేవాడని చెప్పారు. బాబా మనుషుల నుంచి తమకు ప్రాణభయం ఉందని, తమ డబ్బులు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఐపీసీ 354, 420 సెక్షన్‌ల కింద గురువారం కేసు నమోదు చేసినట్టు పోలీసులు చెప్పారు. నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాల ద్వారా గాలిస్తున్నామని వెల్లడించారు.

ట్రాఫిక్ పోలీసులపై యువకుడి దాడి

మద్యం మత్తులో హల్‌చల్

రెండు కేసులు నమోదు



పోలీసులతో వాగ్వాదం చేస్తున్న యువకుడు

వరంగల్ అర్బన్ క్రైం : మద్యం మత్తులో ఓ యువకుడు పోలీసు సిబ్బందిపై దాడి చేశాడు. బ్రీత్ ఎనలైజర్‌తో ఊదమంటే సతాయిస్తూ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇదంతా వరంగల్ ట్రాఫిక్ ఇన్‌చార్జి ఏసీపీ చైతన్యకుమార్ సమక్షంలోనేజరగడం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం... హన్మకొండకు చెందిన రాజేశ్ అనే యువకుడు బుధవారం రాత్రి స్నేహితుడితో కలిసి హన్మకొండ పెట్రోల్‌పంపు నుంచి భీమారం వైపునకు కారులో వెళ్తున్నాడు. అదే సమయంలో హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు కేయూ జంక్షన్‌లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో వరంగల్ ట్రాఫిక్ ఇన్‌చార్జి, ఏసీపీ చైతన్యకుమార్, హన్మకొండ ట్రాఫిక్ సీఐ కిశోర్‌కుమార్, ఎస్‌ఐలు రవిరాజు,సోమయ్యతో పాటు సిబ్బంది ఉన్నారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రాజేశ్ దూరం నుంచి పోలీసులను చూసి కారు ఆపి కాళ్లకు పనిచెప్పాడు. గమనించిన పోలీసులు అతన్ని వెంబడించి పట్టుకున్నారు. దీంతో మద్యం మత్తులో ఉన్న రాజేశ్ ఇద్దరు పోలీసులపై దాడికి దిగాడు. ఎలాగోలా అతన్ని పోలీసులు ఏసీపీ వద్దకు తీసుకువచ్చారు. బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తుండగా రాజేశ్ సహకరించలేదు. తాను విలేకరినని, తనను ముట్టుకుంటే సీరియస్‌గా ఉంటుందని హెచ్చరించాడు.

చివరికి నలుగురు పోలీసులు పట్టుకుని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా 170 శాతం ఆల్కహాల్ శాతం వచ్చింది. ఈ మేరకు రాజేశ్‌పై డ్రంకెన్ డ్రైవ్ కేసుతో పాటు పోలీసు సిబ్బందిపై దాడి కేసు నమోదుచేశారు. కాగా, దాడికి గురైన పోలీసు సిబ్బంది ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు.

కాకతీయుల కట్టడాలకు గుర్తింపు తీసుకువస్తా..

బోస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్



ఖిలావరంగల్‌లోని శిల్పాలను తిలకిస్తున్న వ్యాగనర్, రిటైర్డు ఐఏఎస్ పాపారావు

ఖిలావరంగల్ : కాకతీయుల కాలంనాటి అద్భుత కళాఖండాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తానని అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్ అన్నారు. ఖిలావరంగల్ మధ్యకోటలోని కాకతీయులశిల్పాలు, కట్టడాలతో పాటు ఖమ్మం రోడ్డులోని మెట్లబావిని గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయుల కాలంనాటి చరిత్ర, పరిపాలనా విధానం అద్భుతమని కొనియాడారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, దక్కన్ హెరిటేజ్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఖిలావరంగల్‌లోని కాకతీయుల కట్టడాలు, రామప్ప, వేయిస్తంభాల దేవాలయం తదితర కట్టడాల గురించి త్వరలో పుస్తకాన్ని వెలువరించనున్నట్లు తెలిపారు. తమ కెమెరాల్లో శిల్పసంపద అందాలను బంధించుకున్నారు. రిటైర్డు ఐఏఎస్, ప్రభుత్వ సలహాదారు పాపారావు మాట్లాడుతూ కాకతీయుల కాలంలోని దేవాలయాలు, నిర్మాణాలు, శిల్ప కళాఖండాలపై రూపొందించనున్న పుస్తకం వాస్తవ రూపంలో ప్రజల మన్ననలను పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ సీఏ మడిపెల్లి మల్లేశం, ఆర్కియాలజీ రంగాచార్యులు(రిటైర్డు డైరెక్టర్), మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, కోట ఇంచార్జి కె.శ్రీకాంత్, గైడ్ డి.రవియాదవ్, అరవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

పసికందు విక్రయంపై విచారణ

ఘటనపై అధికారుల సీరియస్



భూక్యాతండాలో విచారణ చేస్తున్న సీడీపీవో, సీడీవో

పర్వతగిరి(వరంగల్ రూరల్ జిల్లా) : మండలంలోని దౌలత్‌నగర్ శివారు భూక్యాతండాలో పసికందును విక్రయించిన ఘటన పై ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సీరియస్ అయ్యారు. తండాకు గురువారం చేరుకుని విచారణ నిర్వహించారు. పసికందు పుట్టిన అనంతరం గుట్టుచప్పుడు కాకుండా విక్రయించారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తండాలో ఐసీడీఎస్ సీడీపీవో కళాకుమారి, సూపర్‌వైజర్ సలోని, రూరల్ జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి తండాలో విచారణ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త భూక్యా భద్రి ఇంటికి వెళ్లి తనకు జన్మించిన బిడ్డ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కార్యకర్త అయి ఉండి పుట్టిన పసికందును విక్రయించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మాయి పుడితే వదిలించుకోవడం, నిర్ధాక్షిణ్యంగా చంపేయడం వంటి ఘటనలకు పాల్పడవద్దని, పుట్టిన పిల్లలను పెంచడం తల్లిదండ్రులకు భారమనిపిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. ఆ శిశువులను శిశు విహార్‌కు తరలించి వారి ఆలనా పాలనా తామే స్వయంగా చూసుకుంటామని తెలిపారు.

కాగా, శిశువు విక్రయంపై అంగన్‌వాడీ కార్యకర్త సహా కుటుంబసభ్యులు పొంతనలేని సమాధానాలు చెబుతుండడంతో అధికారులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శిశువు అదృశ్యంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. అనంతరం ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు తండావాసులకు అవగాహన కల్పించారు. ఆడ శిశువులను విక్రయించవద్దని, ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు చేపడుతామన్నారు. ఆడపిల్లను విక్రయించిన ఘటన వెలుగు చూడడంతో తండాతో పాటు మండలంలో చర్చనీయాంశమైంది.



నాగయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క

తెలంగాణ వచ్చాక దొరల పాలనే కొనసాగుతోంది

టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క

డోర్నకల్(మహబూబాబాద్ జిల్లా): సకల జనులు, సబ్బండ వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణలో దొరల పాలన, దోపిడి వ్యవస్థనే కొనసాగుతోందని టీమాస్ రాష్ట్ర నాయకురాలు విమలక్క ఆరోపించారు. డోర్నకల్‌మండలం అందనాలపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మేకల నాగయ్య స్థూపాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో విమలక్క మాట్లాడుతూ రజాకారులు, జమీందార్లు, దేశ్‌ముఖ్‌ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాగయ్య పోరాడి జైలు పాలయ్యాడని చెప్పారు. ఆయన పోరాట చరిత్రను తెలంగాణ సాయుధ పోరాట యోధుల జాబితాలో చేర్చకపోవడం దారుణమన్నారు. 60సంవత్సరాల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ కావాలని ఎన్నో పోరాటాల చేసిన ఫలితంగా స్వరాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రస్తుత తెలంగాణలోనే దోపిడి, అవినీతి ఎక్కువైందని, ప్రభుత్వాన్ని నిలదీసే హక్కును హరించి వేస్తున్నారని విమర్శించారు. దొరల అహంకారం స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు.

అడవి బిడ్డల పోడు భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటుందని, మైనారిటీ, దళితులపై విచ్చలవిడిగా దాడులు జరుపుతున్నారని, అందుకు ప్రత్యేక ఉదాహరణ నేరెళ్ల ఘటన అని విమలక్క గుర్తుచేశారు. ఈ ఘటనలో దళితులు గాయపడితే 20 రోజుల తర్వాత మంత్రి కేటీఆర్ పరామర్శించి దెబ్బలు ఏవిధంగా తగిలాయో కమిషన్ వేయించి విచారణ జరిపిస్తామని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంలో దొరల పెత్తనం, దోపిడిపై అందరు ఒక్కతాటిపై రావాలని, యువత ముందుకు రాకపోతే భవిష్యత్‌లో పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన అంతమొందించేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కాకి లక్ష్మారెడ్డి, పోటు రంగారావు, పోతినేని సుదర్శన్, తిర్మల్‌రావు, బయ్యారం జడ్పీటీసీ గౌని ఐలయ్య, వెంకన్న, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

రివర్స్ పంపింగ్‌తో ఉమ్మడి జిల్లాకు నష్టం

● ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకంతో ప్రయోజనం లేదు ● బీజేపీ రాష్ట్ర నేతలు టి.రాజేశ్వర్‌రావు, ధర్మారావు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేశ్వర్‌రావు

మట్టెవాడ(వరంగల్) : మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి ద్వారా మిడ్ మానేరుకు తరలించిన నీటిని రివర్స్ పంపింగ్‌తో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి పంపిస్తే ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. హన్మకొండలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో టీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతిపాదించిన 4.25 లక్షల ఎకరాల ఎస్సారెస్పీ ఆయకట్టుకు నీరు రావడం లేదన్నారు. అందువల్లే కంచనపల్లి ప్రాజెక్ట్‌ను ప్రతిపాదించారన్నారు. ఎస్సారెస్పీ నుంచి వరంగల్ నగరానికి నీరు రావడానికి అనేక కష్టాలుపడాల్సి వచ్చిందని తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు వల్ల ధర్మసాగర్ చెరువులోకి నీరు వచ్చిందని, లేకుంటే వరంగల్ నగర ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందిపడాల్సి వస్తోందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి(150కి.మీ), మిడ్ మానేరుకు(150కి.మీ), అక్కడి నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (250 కి.మీ)కు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తీసుకెళ్లి వరంగల్ జిల్లాలోని ఎస్సారెస్పీ ఆయకట్టుకు అందిస్తామని ప్రభుత్వం చెప్పడం సరైంది కాదన్నారు. ఏటూరునాగారం తుపాకులగూడెంవద్ద నిర్మించతలపెట్టిన బ్యారేజీ ద్వారా 50 టీఎంసీల నీటిని పంపింగ్ చేసి ఆయకట్టును పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. 105 కి.మీ. నుంచి కాకుండా 400కి.మీ నుంచి నీటిని తీసుకువస్తామనడం అర్థరహితమన్నారు.

కడియం సమాధానం చెప్పాలి..

ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాకు జరిగే నష్టంపై ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, జిల్లా ప్రజాప్రతినిధులు రైతులకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులను బలవంతంగా పోచంపాడుకు ఎందుకు తరలించారని ప్రశ్నించారు. దీనిపై ఉద్యమం నిర్వహించడానికి బీజేపీ కార్యాచరణ రూపొందిస్తుందన్నారు.ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, మందాడి సత్యనారాయణరెడ్డి, నాయకులు వంగాల సమ్మిరెడ్డి, రావుల కిషన్, బింగి శ్రీనివాస్, గండ్రాతి యాదగిరి, కొత్త రవి, బన్న ప్రభాకర్, గై సారంగపాణి, రాజేంద్రప్రసాద్, శ్రవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ సస్పెన్షన్

హన్మకొండ టౌన్: నిధుల దుర్వినియోగం ఆరోపణలపై జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ) పరిధిలోని మహబూబాబాద్ బ్రాంచ్ మేనేజర్ ఎం.రజితపై సస్పెన్షన్ వేటు పడగా, మరో ముగ్గురికి మెమోలు జారీ చేశారు. మహబూబాబాద్ బ్రాంచ్‌లో రెండు నెలల క్రితం ఆడిట్ నిర్వహిస్తుండగా 2013-14 సంవత్సరానికి సంబంధించి దాదాపు రూ.32లక్షల వ్యత్యాసం వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆడిటర్ డీసీసీబీ అధికారుల దృష్టికి తీసుకురాగా విచారణకు ఆదేశించారు. డీసీసీబీ ఏజీఎం రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టిన విచారణలో రూ.5లక్షల 50వేలు దుర్వినియోగం అయినట్లు తేల్చారు. ఈ విచారణ రిపోర్టు ఆధారంగా డీసీసీబీ సీఈవో అంజయ్య బుధవారం బ్రాంచ్ మేనేజర్ రజిత (ప్రస్తుతం నెక్కొండ బ్రాంచ్ మేనేజర్)ను సస్పెండ్ చేయడంతో పాటు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అసిస్టెంట్ మేనేజర్ అశ్రిత, క్లర్క్ నిర్మల, మరో క్లర్క్ శ్రీనివాస్‌రెడ్డిలకు మెమోలు జారీ చేశారు. కాగా, ఉత్తర్వులు గురువారం సంబంధిత ఉద్యోగులకు అందజేశారు.

అంతరిక్ష విద్యపై ఆసక్తి పెంచుకోవాలి

ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ రబీంద్రకుమార్, గుమ్మళ్ల అభినవ్



ఇస్రోపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

కురవి(మహబూబాబాద్ జిల్లా) : విద్యార్థులు అంతరిక్ష విద్యపై అవగాహన పెంపొందించుకుని దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇస్రో శాస్త్రవేత్తలు డాక్టర్ రబీంద్రకుమార్ నాయక్, గుమ్మళ్ల అభినవ్ అన్నారు. ఈ నెల 12న అంతరిక్ష శాస్త్రవేత్త డాక్టర్ విక్రంసారాబాయి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు అంతరిక్ష విద్యపై అవగాహన కల్పించేందుకు కురవి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్‌లోవిద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వీడియోలు,కరపత్రాలు, పుస్తకాల ద్వారా రాకెట్‌లు తయారుచేసే విధానం, రాకెట్ ద్వారా ఉపగ్రహాలు అంతరిక్షంలోకి పంపే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఇస్రోలో చేరాలంటే చదవాల్సిన సబ్జెక్టుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ హైదరాబాద్ శాస్త్రవేత్తలు స్వప్న, శివశంకర్, కృష్ణప్రియ, ఇంచార్జి హెచ్ఎం రవికుమార్, ఉపాధ్యాయులు దామోదర్, మహేందర్‌రెడ్డి, మాంజీ తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ పుల్లన్న దళసభ్యుడి లొంగుబాటు



దళసభ్యుడి అరెస్టు చూపుతున్న సీఐ రమేష్‌నాయక్

కొత్తగూడ (మహబూబాబాద్ జిల్లా) : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాయల వర్గానికి చెందిన దళ నేత పుల్లన్న దళసభ్యుడు మోతె వీరన్న అలియాస్ వీరారెడ్డి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కొత్తగూడ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరారెడ్డి అరెస్టును చూపించారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌నాయక్ మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన మోతె వీరారెడ్డి 15సంవత్సరాల క్రితం అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూవివాదం పరిష్కారానికి ఎన్డీ దళనేత పుల్లన్నను సంప్రదించాడన్నారు. నాటి నుంచి ఆ దళంలో సభ్యుడిగా కొనసాగాడని చెప్పారు. ఈ క్రమంలో అనారోగ్య కారణాలతో వీరారెడ్డి లొంగిపోయినట్లు తెలిపారు. కాగా, అజ్ఞాతంలో ఉన్నవారు జనజీవన స్రవంతిలో కలవాలని సీఐ సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడ, గంగారం ఎస్సైలు సతీష్, బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ చంద్రశేఖర్

ఫైలేరియా మాత్రలు వేసుకోవాలి

వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల రాష్ట్ర పరిశీలకుడు చంద్రశేఖర్

ఐనవోలు(వరంగల్ అర్బన్ జిల్లా): ఫైలేరియా(బోధకాలు) వ్యాధి వృద్ధి చెందకుండా ముందు జాగ్రత్తగా సంవత్సరానికి ఒకసారి ప్రభుత్వం సరఫరా చేసే డీఈసీ మాత్రలు వేసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాల రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ చంద్రశేఖర్ అనారు. నులిపురుగులు,బోధకాలు నిర్మూలన దినోత్సవంలో భాగంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకుగురువారం ఆల్‌బెండోజోల్, డీఈసీ మాత్రలను వేశారు. పున్నేలు, ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య బృందంతో కలిసిఆయన పరిశీలించి మాట్లాడారు. 01-19 ఏళ్ల వయస్సు గల వారికి నులిపురుగుల నిర్మూలనకై అల్‌బెండోజోల్ మాత్రలు, రెండేళ్ల నుంచి వృద్ధాప్యం వయస్సుగల వారికి డీఈసీ మాత్రలను ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ఆగస్టు 10 నుంచి 13వ తేదీ వరకు జరుపుకునే పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పైడిరాజు, మండల వైద్యాధికారి పద్మశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పున్నేలు మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు అల్‌బెండోజోల్, డీఈసీ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారయణ, ఉపాధ్యాయులు మహేందర్, రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

● మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం



చీఫ్ సెక్రెటరీకి వినతిపత్రం అందజేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, ఇతర జాక్ నాయకులు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి : నర్సంపేటను వరంగల్ రూరల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ నర్సంపేట నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ నేతలు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేటకు జిల్లా కేంద్రంగా అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 31 జిల్లాల్లో 30 జిల్లాలకు జిల్లా కేంద్రాలు ప్రకటించి వరంగల్ రూరల్ జిల్లా కేంద్రాన్ని విస్మరించడంతో ఈ జిల్లా పరిధిలోని మండలాల ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాను శాస్త్రీయంగా విభజించకపోగా రాజకీయ కోణంలో మాత్రమే విభజనచేశారని అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి జయశంకర్ జిల్లాలో కలపాలని, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంతాన్ని వరంగల్ అర్బన్‌లో విలీనం చేయాలని ఆందోళనలు జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి గుర్తు చేశారు. వరంగల్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద విద్యా కేంద్రంగా అన్ని వనరులు, వసతులు ఉన్న నర్సంపేటను వరంగల్ రూరల్ కేంద్రంగా ప్రకటించాలని నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలు, పార్టీలు జేఏసీగా ఏర్పడి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయం, డీఎస్‌పీ కార్యాలయం, ఏరియా హాస్పిటల్, ప్రభుత్వ కార్యాలయాలు ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే రెండవ అతిపెద్ద పట్టణంగా నర్సంపేట అభివృద్ధి చెందిందని తెలిపారు. నీటి కొరత లేకుండా ఈ ప్రాంతంలో పాఖాల సరస్సు, మాధన్నపేట చెరువు ఉందని తెలిపారు. నర్సంపేటను కాదని వేరొక చోట జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి నర్సంపేటను జిల్లా కేంద్రంగా వెంటనే ప్రకటించాలని ప్రకాశ్‌రెడ్డి, జేఏసీనేతలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ అఖిలపక్ష జేఏసీ నాయకులు అంబటి శ్రీనివాస్, నాగెల్లి సారంగం, ఎర్ర యాకూబ్‌రెడ్డి, బూరుగు రవీందర్ గౌడ్, కొడిదెల సంజయ్‌కుమార్, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బొట్ల పవన్, ఎస్‌కె జావీద్, బొనగాని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలను కాపాడుకుంటాం'

ఆత్మకూరు : పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని, కష్టసుఖాల్లో కాపాడుకుంటామని పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రామ రెడ్డి అన్నారు. నీరుకుళ్లలో అనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్తలు కొమురయ్య, లచ్చయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలను ఇనగాలతోపాటు, జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు ఉడుత సంగీత, నాగెల్లి సామ్యెల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉడుత మహేందర్, పొనుగోటి సత్యనారాయణ గురువారంపరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు ఆర్థికసహాయం అందించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, నాయకులు రమేష్, బయ్యపైడి కల్యాణ్, సదానందం పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి

• డీఎంహెచ్‌వో అశోక్‌ఆనంద్


శాయంపేటలో నులిపురుగు నివారణ మందును వేస్తున్న అశోక్‌ఆనంద్

శాయంపేట : విద్యార్థులు నులిపురుగుల బారిన పడకుండా పరిశుభ్రతను పాటించాలని డీఎంహెచ్‌వో అశోక్ ఆనంద్‌అన్నారు. శాయంపేటలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు భోజనం చేసే క్రమంలో తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు కోరారు. లేని పక్షంలో మట్టి లోపలికి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని, తెల్లరక్త కణాలను తినడంతో ప్రాణాప్రాయం ఏర్పడుతుందన్నారు. వీటి నివారణ కోసం పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేకంగా మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. 1నుంచి 19 ఏళ్ల వయస్సు ఉన్నవారు భోజనం చేసిన గంట తర్వాత మాత్ర వేసుకోవాలని సూచించారు. 2 ఏళ్ల వరకు సగం మాత్ర, ఆపైవారు పూర్తి మాత్రను వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాలల ఆరోగ్య సంరక్షణ అధికారి బత్తిని సుధీర్, మలేరియానివారణ అధికారి శిరీష్, ఎంఈవో పున్నం యాదవరెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి విజేంద్రకుమార్, హెల్త్ సూపర్‌వైజర్ స్వామి, గోవర్ధన్‌రెడ్డి, జయమ్మ, పీహెచ్‌ఎన్ మనోరమ పాల్గొన్నారు.

'నులి పురుగుల నివారణకు మందులను వాడాలి'

సంగెం : నులి పురుగుల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సుధీర్ తెలిపారు. సంగెంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేకాధికారి నీలిమా, మండల విద్యాశాఖాధికారి జి.బ్రహ్మయ్య, వైద్యసిబ్బంది, జయమ్మ, జువేది పాల్గొన్నారు.


కలెక్టరేట్ గేటు ఎదుట ధర్నాచేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

'వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి'

వరంగల్ రూరల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించే వరకు నిరసనలు కొనసాగుతాయనిఎమ్మార్పీఎస్ నేతలు కొండేటి సారంగపాణి మాదిగ, కోలికపోగు వెంకటేశ్వర్‌రావు మాదిగ, సంకినేని వెంకటేమాదిగ, కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ తెలిపారు. వర్గీకరణ బిల్లును ఈ వర్షాకాలం సమావేశాల్లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ కార్యాలయం ముఖద్వారం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా కన్వీనర్ ఈదునూరి కవిత మాదిగ, ఎమ్మార్పీఎస్ నేతలు మస్కె సదయ్య, మాదాసు రాంబాబు, దుప్పటి మొగిలి, సుధాకర్, కృష్ణ, రమేష్, విష్ణు, యాకయ్య, అనిల్, క్రాంతి, రఘు, రాజు, శ్రీకాంత్, ప్రతాప్, నిర్మల, సరోజన, మరియమ్మ, సారయ్య, రవి, రజిత పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

పరకాల : పరకాలతో పాటు దామెర మండలాల్లో గతంలో గుడుంబా అమ్మకాలు జరిపిన వ్యక్తుల ఇళ్లను పరకాల ఎక్సైజ్ పోలీసులు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ జగన్నాథరావు విలేకరులతో మాట్లాడుతూ అమ్మకాలు జరిపిన ఇళ్లల్లో తనిఖీలు చేయడంజరిగిందని, ఇప్పుడు ఎలాంటి గుడుంబా ఆనవాళ్లు కూడా లభించలేదని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు రమేష్, రఘు, లక్ష్మణాచారి, రవి, సారయ్య పాల్గొన్నారు.

'చేపల పెంపకం లాభాదాయకం'

సంగెం : చేపల పెంపకం అధిక లాభాలుంటాయని మామునూరు కృషి విజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ అన్నారు. కుంటపల్లిలో చేపల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతుకు చెందిన భూమిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషణతోపాటు చేపల పెంపకంను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇస్తున్న బర్రెలు, గొర్రెల పతకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సంగెం పశువైద్యాధికారి ధర్మపురి రవికుమార్, డాక్టర్ జి.బాలాజీ, రైతులు సాంబయ్య, నాగిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టాలి'

పరకాల : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా లయన్స్‌క్లబ్ గవర్నర్ సంపత్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలో లయన్స్‌క్లబ్ పరకాల 37వ వ్యవస్థాపన దినోత్సవం పురస్కరించుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రేపూరి భాస్కర్‌రెడ్డి, సాంబశివుడు, ఓంప్రకాశ్, మల్లేశం, జయపాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జయశంకర్ పాల్గొన్నారు.


తిమ్మాపురంలో మొక్కను నాటుతున్న వరంగల్ ఆర్డీవో మహేందర్‌జీ

'ప్రతీ వ్యక్తి మొక్కలను నాటాలి'

సంగెం : ప్రతీవ్యక్తి తనవంతు బాధ్యతగా మొక్కలను నాటి.. సంరక్షించాలని వరంగల్ ఆర్డీవో మహేందర్ జీ పిలుపునిచ్చారు. తిమ్మాపురం గ్రామశివారులోని ఎస్‌ఆర్‌ఎస్‌పీ స్థలంలో ప్రజలతో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వాలు మనుగడ సాగిస్తాయన్నారు. ఇదే నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంను విజయవంతం చేసేందుకు ప్రతీవ్యక్తి తన వంతుగా రెండుకంటే ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటి, వాటి బాధ్యతలను చేపట్టాలని అన్నారు. దీని వలన భావితరాలకు చెట్లు ఉపయోగపడుతాయని వివరించారు. హరితహారంతో గ్రామంలో పచ్చదనంతో కళకళలాడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో భద్రునాయక్, డిప్యూటీ తహసీల్దార్ రాజ్‌కుమార్, సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ శారద, ఏపీఎం అనిత, స్థానికులు పాల్గొన్నారు.

శాంతి మండల సమాఖ్య నూతన కమిటీ

సంగెం : మండలంలోని గ్రామాఖ్య సంఘాలను పటిష్ట పరిచి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలో గురువారం జరిగిన ప్రత్యేక సమావేశంలో పాలకవర్గంకు మహిళ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐకేపీ ఏపీఎం కిషన్ తెలిపారు. అధ్యక్షురాలిగా గాంధీనగర్‌కు చెందిన ఎన్.శైలజ, ఉపాధ్యక్షురాలిగా మొండ్రాయికి చెందిన పొగాకుల సత్యవతి, కార్యదర్శిగా గవిచర్లకు చెందిన ఉండి సునిత, కోశాధికారిగా చింతలపల్లికి చెందిన దుడ్డె మాధవి, సహాయ కార్యదర్శిగా కుంటపల్లికి చెందిన బండ లక్ష్మిలు ఎన్నికైనట్లు వివరించారు. ఈ కమిటీ యేడాదిపాటు పదవిలో కొనసాగుతారని వివరించారు. మాజీ అధ్యక్షురాలు అర్చన, శ్రీలత, కార్యాలయ సిబ్బంది గుండేటి కుమారస్వామి, గుండేటి ఏలియా, సదిరం రాజయ్య, స్వరూప, సుజాత, కృష్ణ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో పలువురికి జరిమానా

సంగెం : మద్యం తాగి వాహనాలను నడిపిన వారికి కోర్టు జరిమానాతోపాటు రెండు రోజుల శిక్షను విధించిందని ఎస్సై దీపక్ తెలిపారు. రెండురోజుల క్రితం తీగరాజుపల్లిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన మేడిపల్లి రమేశ్‌కు రూ.15వందల జరిమానాతోపాటు రెండు రోజుల శిక్షను విధించిందన్నారు. కీర్తిరాజుకు రూ.1000, పస్తం కుమార్‌కు రూ.1300జరిమానా విధించిందని ఎస్సై వివరించారు.

అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో


రాస్తారోకో నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

పరకాల : చలో కలెక్టరేట్ ముట్టడిలో విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ పరకాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకోతోపాటు కళాశాలల బంద్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బాగ్ కన్వీనర్ కట్టగాని శ్రీకాంత్ మాట్లాడారు. కార్యక్రమంలో మేకల అశోక్, విక్రం, అజయ్, సాయి, రాజునాయక్, శ్రీకాంత్, ప్రవంతి, ప్రవళిక, మమత, దివ్య, లలిత పాల్గొన్నారు.

'పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి'


సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సదానందం

పరకాల : ఉపాధ్యాయులకు సంబంధించిన సీపీఎస్‌ను రద్దుచేస్తూ పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు సింగరాజు సదానందం కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఉపాధ్యాయుల సంఘాల పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో కంట్రీబ్యూటరీ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సెప్టెంబర్ 1-2004 సంవత్సరం నుంచి ఏకపక్షంగా సీపీఎస్ అమలు పరుస్తున్నారని, దానివల్ల ఉద్యోగి యొక్క పింఛన్ షేర్‌మార్కెట్‌కు వదిలివేయడంతో రిటైర్మెంట్ తర్వాత ఉద్యోగి కుటుంబం యొక్క జీవన ప్రమాణస్థాయి ఒక్కసారిగా పడిపోతుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం పాత పింఛన్ విధానం అమలు చేయుటకు అవకాశం ఉన్నా ఉపయోగంలోకి తేవడంలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, కోశాధికారి మార్త రాజేందర్, కార్యదర్శి అశోక్, శ్రీనివాస్, రమాదేవి, శ్రీనివాసులు, భిక్షపతి, రమేష్, రాజిరెడ్డి, లింగమూర్తి, వీరయ్య, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఇనగాల పరామర్శ

సంగెం : మండలంలోని పల్లార్‌గూడ్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన టి.కమలాకర్ కుతురు మృతి చెందింది. దీంతో గురువారం కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి గ్రామంలోని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోహన్, సంజీవరెడ్డితో పాటు పలువురు పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఎంపీటీసీకి పరామర్శ..

ఆశాలపల్లికి చెందిన ఎంపీటీసీ దేశినేని యాదగిరిరావును కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పరామర్శించారు. ఇటీవల ఎంపీటీసీ తండ్రి చలపతిరావు మృతి చెందడంతో గురువారం ఎంపీటీసీ ఇంటికి వెళ్లి ఇనగాల పరామర్శించారు.

బతుకమ్మ చీరల లబ్ధిదారులను ఎంపిక చేయాలి : ఎంపీడీవో

గీసుగొండ : రాష్ట్రప్రభుత్వం చేపట్టిన బతుకమ్మ చీరల లబ్దిదారులను గ్రామకార్యదర్శులు, వీవో సంఘాల సభ్యులు కలిసి ఎంపిక చేయాలనిఎంపీడీవో సాయిచరణ్ అన్నారు. గురువారం ఐకేపీ సీసీలు, కార్యదర్శులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. 18ఏళ్ల నిండి ఉండి తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న మహిళలను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవీంద్రారెడ్డి, ఏపీవో మోహన్‌రావు, సీసీలు అశోక్, శోభ, ఎంసీవో సురేష్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి..

శాలసిద్ధి..

- ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ పోర్టల్
- విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై నిరంతర మదింపు
- 7 పాయింట్ల ఎజెండా అమలే ధ్యేయం
- తాము సేవలందించే బడులకు గ్రేడింగ్ ఇచ్చే అవకాశం ఉపాధ్యాయులకే..

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్

ప్రతీ ప్రభుత్వ పాఠశాల పనితీరుపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించనుంది. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ఈ దిశగా చర్యలు చేపట్టింది. ఇందుకోసం 'శాలసిద్ధి' పేరిట ప్రత్యేక వెబ్‌సైట్‌ను గతేడాది జనవరి 10 నుంచి అందుబాటులోకి తెచ్చింది కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ. (ఎమ్‌హెచ్‌ఆర్డీ) బాలల్లో విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసి, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల సమస్యలను పరిష్కరించడమే శాలసిద్ధి అంతిమ ధ్యేయం. ఈ వెబ్‌సైట్ ద్వారా సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునే తీరుతెన్నులపై ఎంఈవోలకు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ అందించాల్సి ఉంది. అనంతరం స్వయంగా ఉపాధ్యాయులే తాము పనిచేస్తున్న బడులకు మౌలిక వసతులు, బోధనా నైపుణ్యాలు వంటి అంశాల ఆధారంగా శాలసిద్ధి వెబ్‌సైట్‌లో గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.

లోపాలను గుర్తించి.. ప్రణాళిక

విద్యా వ్యవస్థలో నాణ్యత, నిపుణత, కొత్త పాఠ్యాంశాల రూపకల్పన, బోధనా సామర్థ్యం, మౌలికవసతుల కల్పన తదితర అంశాల్లో నిత్యనూతనత్వాన్ని చూపిస్తేనే విద్యా వ్యవస్థ విజయవంతం అవుతుంది. ఈ లక్ష్యాలను సాధిస్తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం, ఉపాధ్యాయులు అపసోపాలు పడుతూనే ఉంటారు. ఎంత చేసినా బోధన - అభ్యసనం మధ్య అస్పష్టత కనిపిస్తూనే ఉంటుంది. నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణయించుకొని నిబద్ధతతో పనిచేస్తూ నిరంతర అధ్యయనం ద్వారా లోపాలను గుర్తించి... వాటిని చక్కదిద్దుకుంటూ వెళ్తే ఏ రంగంలోనైనా పురోగతి సాధ్యమే. విద్యా రంగానికి కూడా ఇదే సూత్రాన్ని అనువర్తించి, పిల్లల్లో సామర్థ్యాల పెంపునకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగా పసివాళ్లలో విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేసే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించి, వాటిని ఆధునికంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. 'శాలసిద్ధి' కార్యక్రమం ద్వారా ప్రతీ పాఠశాలను మూల్యాంకనం చేయనున్నారు. అయితే మన జిల్లాలో సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో శాలసిద్ధి కార్యక్రమం లక్ష్యాలు, వెబ్‌సైట్ నిర్వహణ, పాఠశాలల గ్రేడింగ్‌పై ఎంఈవోలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నా రు. పాఠశాల అభివృద్ధికి శాలసిద్ధిలో 7 కీలక అంశాలతో పాటు మూలప్రమాణాలను నిర్దేశించారు. వాటికి సంబంధించిన 49 ప్రామాణికాలు సూచించడం గమనార్హం.

ఎన్‌యూఈపీఏ ఆధ్వర్యంలో..

శాలసిద్ధి కార్యక్రమం విధివిధానాలు, వాటిని అమలు చేసే మార్గదర్శకాలను ఢిల్లీలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌యూఈపీఏ) రూపొందించింది. గతేడాది జనవరి 10 నుంచి అధికారిక వెబ్‌సైట్‌ను ఎంహెచ్‌ఆర్డీ ప్రారంభించింది. www.shaalasiddhi.nuepa.orgలో వివరాలు నమోదు చేయాలి. ఈ వెబ్‌సైట్‌లో పాఠశాలల ప్రమాణాలు, మూల్యాంకనం, శాలసిద్ధికి సంబంధించి అన్ని నివేదికలు పొందుపరి చారు.

పాఠశాల యూనిట్‌గా.. డ్యాష్ బోర్డు

వెబ్‌సైట్‌లోని డ్యాష్ బోర్డులో ప్రతి పాఠశాలను ఒక యూనిట్‌గా తీసుకుంటారు. ఇందులో 3 భాగాలు ఉంటాయి. మొదటి భాగం లో పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రాథమిక సమాచారం ఉంటుంది. రెండోభాగంలో 7 కీలక రంగాలతో పా టు వాటి మూల ప్రమాణాల్లో పాఠశాల సమగ్ర రూపం ఎలా ఉందో తెలిసిపోతుంది. 3వ దానిలో పాఠశాల నిరంతర అభివృద్ధికి తీసుకునే చర్యల ప్రస్తావన ఉంటుంది. ఈ డ్యాష్‌బోర్డు ద్వారా పాఠశాలల స్థితిగతులను ప్రతి ఒక్కరు తెలుసుకోవచ్చు.

పాఠశాలల మూల్యాంకనం చేస్తారిలా..

తమతమ పాఠశాలలో ఏయే మౌలిక వసతుల కల్పన జరగాలో వాటిలో పనిచేసే ఉపాధ్యాయులే మూల్యాంకనం చేయబోతున్నారు. ఇందులో 3, 2, 1 గ్రేడులు ఇచ్చారు. శాలసిద్ధి సూచించిన 7 ప్రధాన అంశాల పరిశీలన ఆధారంగా పాఠశాల స్థితిని నిర్ధారిస్తారు. ఆయా బడుల్లో పనిచేసే ఉపాధ్యాయులే ఈ మూల్యాంకనం చేసి, స్వయంగా గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఏదైనా పాఠశాలకు అక్కడి ఉపాధ్యాయుడు 3వ గ్రేడు ఇస్తే దానిలో అన్ని సదుపాయాలు ఉన్నట్టు లెక్క. రెండో గ్రేడు ఇస్తే ఫర్వాలేదని అర్థం.. 1వ గ్రేడు ఇస్తే ఆ బడిని పూర్తిస్థాయిలో మార్చాల్సి ఉంటుందని అభిప్రాయపడినట్లు.



ఇది విప్లవాత్మక చర్య



శాలసిద్ధి ద్వారా పాఠశాలల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అభ్యసన లక్ష్యాలు ఏవిధంగా ఉన్నాయో ఎమ్‌హెచ్‌ఆర్డీ తెలుసుకోవచ్చు. లక్ష్యాల సాధన దిశగా బడులు ఎంత వరకు సఫలీకృతం అవుతున్నాయనే విషయం ఉపాధ్యాయులు పొందుపర్చనున్న ఫీడ్‌బ్యాక్‌తో తెలిసిపోనుంది.

- మనోజ్‌కుమార్, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి, ఎస్ఎస్ఏ

వెబ్‌పోర్టల్ ప్రత్యేకతలివీ..

- 'శాలసిద్ధి' వెబ్‌పోర్టల్‌లో పరస్పర చర్చా వేదికను ఏర్పాటు చేశారు. దీనిలో ప్రత పాఠశాల తన స్వీయ మూల్యాంకన నివేదికను సమర్పించే వీలుంది.
- ప్రతి పాఠశాల హెచ్‌ఎం తన యూ-డైస్ కోడ్‌ను యూజర్ ఐడీగా ఉపయోగించి లాగిన్ కావచ్చు.
- అనంతరం పాఠశాలకు సంబంధించిన 7 కీలక అంశాలను పొందుపరచాలి.
- మూల్యాంకనం నివేదికను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు వీక్షించే అవకాశం ఈ పోర్టల్‌లో ఉన్న ప్రత్యేక లక్షణం.
- పరిశీలన అనంతరం ప్రతిస్పందన తెలియజేసే అవకాశం ఉంది.
- పాఠశాల సమాజంతో కలిసి క్రియాశీలకంగా పనిచేసేందుకు, పాఠశాల యాజమాన్య సంఘాలతో భాగస్వామ్యాన్ని పెంపొందించుకునేందుకు ఈ పోర్టల్ సాయపడుతుంది.
- విద్యా వనరుల పర్యవేక్షణ, ప్రణాళికల తయారీ, వనరులను సిద్ధం చేసుకోవడంలో శాలసిద్ధి పోర్టల్ ఊతకర్రలా పనిచేయనుంది.
- 1 నుంచి 9 తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఎమ్ఎహ్ఆర్డీ శాఖ ఆన్‌లైన్‌లో తెలుసుకునే వీలు కలుగనుంది.



పాలేరు వాగుపై తెప్ప సాయంతో వెళ్తున్న రైతు ఇద్దయ్య

పొలంబాటలో

కోటి తి(తె)ప్పలు

- పొలాలకు చేరుకునేందుకు పాలేరు వాగు మీదుగా తెప్పల ప్రయాణం
- రామవరం రైతుల జీవన సమరం
- బిక్కుబిక్కుమంటూ ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు

దంతాలపల్లి(మహబూబాబాద్ జిల్లా)

ఊరి శివారులోని తమ పొలాలకు చేరుకోవాలంటే అక్కడి రైతులు పాలేరు వాగు మీదుగా ప్రమాదకర ప్రయాణం సాగించాల్సి వస్తోంది. ఏటా వర్షాకాలంలో ఇదే తంతు! బతుకుజీవుడా అనుకుంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని.. రైతులు, వ్యవసాయ కూలీలు ఒకరి చేతులు మరొకరు పట్టుకొని గుంపులుగుంపులుగా తెప్పల్లో కూర్చొని వాగు మీదుగా పొలంబాట పట్టాల్సి వస్తోంది. ఈ పరిస్థితి మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలం ఆగపేట శివారులోని రామవరంలో నెలకొంది.

రామవరం గ్రామంలో 150 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. 1930లో పెద్ద ముప్పారం గ్రామం నుంచి వలస వచ్చిన వారితో రామవరం గ్రామం ఏర్పడిందని చెబుతారు. ఊరి సమీపంలోనే పాలేరు వాగు ఉంది. దీనికి ఇరువైపులా సుమారు 60 మంది రైతులకు 150 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఏటా వర్షాకాలంలో ఊరి శివారులో ఉన్న రైతుల పొలాల మార్గాం వాగు ప్రవాహంతో మూసుకుపోతుంటుంది. దీంతో అన్నదాతలు పొలాలకు చేరుకోవాలంటే వాగును తప్పకుండా దాటాల్సిన పరిస్థితి. ఈ గత్యంతరం లేని పరిస్థితుల్లో కొందరు వాగు దాటేందుకు పడవలను వాడుతుంటే.. ఇంకొందరు తెప్పలను వినియోగిస్తున్నారు. ఇంకా బాగా వర్షాలు కురిస్తే వారాలకొద్దీ పొలాలను వదిలేసి రైతులంతా ఊళ్లోనే ఉంటారు..

ఆదమరిస్తే అంతే సంగతులు..

పాలేరు వాగు దాటేందుకు రామవరం రైతులు ఉపయోగిస్తున్న తెప్ప, పడవలకు ఒడ్డు దాటే క్రమంలో ప్రమాదం సంభవించే అవకాశాలూ ఉన్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి. మండలంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో 2015 సంవత్సరంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఆ ప్రమాద ఘటనలో 10 పశువులు జలసమాధి అయ్యాయి. ఇక రామవరం రైతులు పెద్ద ముప్పారానికి వెళ్లాలంటే ఆగపేట శివారులోని తండాల నుంచి 7 కిలోమీటర్ల మేర దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పాలేరు వాగుపై బ్రిడ్జీ నిర్మిస్తే కేవలం 1.5 కిలోమీటర్ల దూరంతోనే పెద్ద ముప్పారానికి రైతులు చేరుకొని వ్యవసాయ సాగు అవసరాలను తీర్చుకునే అవకాశం ఉంటుంది. దీనిపై పలువురు ప్రజాప్రతినిధులకు స్థానికులు చెప్పినా పట్టించుకోవడం లేదు.

వాగుపై వంతెన నిర్మించాలి



పాలేరు వాగుపై బ్రిడ్జీ లేకపోవడంతోనే పలుమార్లు రైతులు మృత్యువాత బారిన పడ్డారు. నాయకులు పట్టించుకోకపోవడంతోనే మేం వ్యవసాయానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

- దైద వెంకన్న, రామవరంవాసి

బ్రిడ్జి నిర్మిస్తేనే కష్టాలు తీరేది



బ్రిడ్జి నిర్మిస్తే వర్షాకాలం, ఎండకాలంలో మాకు బాధలు తప్పుతాయి. పాలేరు వాగుపై బిడ్రి నిర్మించకపోవడంతో వర్షం వచ్చినప్పుడల్లా తెప్పల సాయంతో భయం, భయంగా పిల్లలతో బడులకు చేరుకుంటున్నాం.

గుగులోతు హన్మానాయక్, రైతు, పెద్దతండా

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి




బ్రిడ్జి నిర్మిస్తే పాలేరు వాగుల మీదుగా రైతుల రాకపోకలు సుగమం అవుతాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి.

- భూక్య సంగీత, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు, నర్సింహులపేట



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత




ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these
2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10
3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these
4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these
5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques
6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these
7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these
8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks
9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these
10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above
11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these
12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these
13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these
14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these
15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above
16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above
17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above
18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these
19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen
20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these
21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these
22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines
23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these
24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these
25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these
27. Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan
28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above
29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these
30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these
31. 1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b 2) a 3) a 4) b 5) b 6) a 7) a 8) e 9) a 10) e 11) d 12) a 13) a 14) a 15) e 16) e 17) e 18) d 19) c 20) a 21) d 22) b 23) b 24) b 25) e 26) b 27) b 28) e 29) d 30) a 31) b

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

